
# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

**17** వ వసంతంలోకి


మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట

శనివారం 24 ఫిబ్రవరి 2024




## వేసవిలో... త్రాగునీటి కోసం

- ఐడీఎస్ఎంటీ సమస్య పరిష్కరానికి కృషి. .పారిశుద్ధ్యం మెరుగుపర్చాలి
- మున్సిపల్ సమీక్ష, జహీరాబాద్ ప్రాంతీయ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ.
- రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ.

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; జహీరాబాద్ మున్సిపల్ పరిధిలో వేసవిలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంబంధిత జిల్లా మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జహీరాబాద్ నియోజకవర్గంలో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా మున్సిపల్ సమావేశ మందిరంలో అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆసుపత్రిని సందర్శించి పలు వార్డులను పరిశీలించారు.

వివరాలు 2లో

## రోడ్డు ప్రమాదంలో... ఎమ్మెల్యే దుర్మరణం

కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి హరీష్ రావు

- ఔటర్ రింగ్ రోడ్డుపై ఘోర రోడ్డు ప్రమాదం
- వాహనాన్ని ఓవర్ టేక్ చేస్తున్న క్రమంలో దుర్ఘటన
- మరో వ్యక్తికి తీవ్ర గాయాలు
- శుక్రవారం తెల్లవారుజామున ఘటన



పటాన్ చెరు మేజర్ న్యూస్ ; పటాన్ చెరు ఔటర్ రింగ్ రోడ్డుపై జరిగిన రోడ్డు ప్రమాదంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత (37) దుర్మరణం పాలయ్యారు. ఘటనలో వాహనం నడుపుతున్న మరో వ్యక్తికి తీవ్ర గాయాల పాలై, హైదరాబాద్ లోని ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఘటన జరిగిన వెంటనే లాస్య నందిత మృతదేహాన్ని సంగారెడ్డి జిల్లా పటాన్ చెరులోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి, అక్కడినుండి పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

వివరాలు 2లో



## సీఎంఆర్ పూర్తి చేయకపోతే చర్యలు తప్పవు

- సీఎంఆర్ కు ఫిబ్రవరి 29 చివరి తేదీ
- గడువు లోపు సీఎంఆర్ కు పూర్తి చేయాలి
- రైస్ మిల్లర్లకు తేల్చి చెప్పిన జిల్లా

కలెక్టర్ రాజర్షి షా


మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; జిల్లాలో అధిక శాతం సీ ఎం ఆర్ పెండింగ్ వున్నా మిల్లుల యజమాన్యలతో మిల్లుల వారీగా శుక్రవారం ఐడిఓసి లోని కలెక్టర్ ఛాంబర్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన గడువు ఫిబ్రవరి 29 వరకు అవకాశం ఇచ్చిందని , అప్పటి లోగా బియ్యం పెట్టని మిల్లుల యజమానులపై ఆర్ ఆర్ యాక్ట్ క్రింద స్థిర చర ఆస్తులు జప్తు చేయడమే కాకుండా , క్రిమినల్ కేసులు తప్పవని హెచ్చరించారు .నెలలు గడుస్తున్నా మిల్లర్లు అలసత్వాన్ని తీవ్రంగా పరిగణిమిస్తామని హెచ్చరించారు .సీఎంఆర్ కేటాయింపులపై కూలంకషంగా చర్చించారు.

వివరాలు 2లో



## ఘనంగా.. సమ్మక్క సారక్క జాతర

బోనం సమర్పించిన రాకేష్ పెద్ద సంఖ్యాలో పాల్గొన్న భక్తులు



వివరాలు 3లో

## గుండెపోటుకు గురైనప్పుడు ప్రతి క్షణమూ విలువైనదే

ఏఐజీ ఆస్పత్రి కన్సల్టెంట్ వైద్యురాలు డాక్టర్ పాశం మేధారెడ్డి



వివరాలు 5లో

## వేసవిలో...
# త్రాగునీటి కోసం

- ఐడీఎస్ఎంటీ సమస్య పరిష్కరానికి కృషి. .పారిశుద్ధ్యం మెరుగుపర్చాలి
- మున్సిపల్ సమీక్ష , జహీరాబాద్ ప్రాంతీయ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ.
- రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ.





మొదటిపేజీ తరువాయి...

ఆసుపత్రి ఎమర్జెన్సీ వార్డు లో టైఫాయిడ్ జ్వరం తో చికిత్స తీసుకుంటున్న కోహిర్ మండలం రాజనిల్లి గ్రామానికి చెందిన ఇంటర్మీడియట్ బైపీసీ విద్యార్థిని మిస్బి అరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.మిస్బీ టైఫాయిడ్ జ్వరం తో చికిత్స తీసుకుంటూ...ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం బోటనీ, జువాలజీ పరీక్షల కోసం సిద్ధం అవుతున్నందుకు అభినందించారు.

ఆస్పత్రిలోని ప్రధాన విభాగాలను మంత్రి స్వయంగా వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ కు పలు సూచనలు చేశారు.ఏరియా ఆసుపత్రిలో ఉన్న డయాలసిస్ విభాగాన్ని సందర్శించారు రోగులతో మాట్లాడారు నిమ్స్ ఆసుపత్రి నెఫ్రాలజీ నిపుణులైన డాక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. డయాలసిస్ విభాగంలో రోగులకు మరిన్ని వైద్య ఆరోగ్య సేవలు అందించడానికి 5 ఐ సి యు బెడ్ లను తక్షణం మంజూరు చేశారు సమీక్ష సందర్భంగా ఐడీఎస్ఎంటీ సమస్య పరిష్కరానికి తీసుకోవలసిన సమీక్షించారు. పట్టణ పారిశుద్ధ్యం మెరుగుపర్చి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు.పట్టణంలో పెరుగుతున్న జనాభా కనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు దృష్టి పెట్టాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. పట్టణంలో మురుగు నీటి వ్యవస్థ, పారిశుద్ధ్యం, రోడ్డు మరమ్మతులు, చెత్త డంపింగ్ యార్డు సమస్యల పరిష్కారానికి సుదీర్ఘంగా చర్చించారు. పట్టణంలో వివిధ జంక్షన్ల సుందరీకరణపై చర్చించారు. సమీకృత వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ భవన దుకాణాల తాళాలను కాంట్రాక్టర్ నుంచి కలెక్టర్ చేతుల మీదుగా మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి అందజేశారు. జహీరాబాద్ నియోజకవర్గ పర్యటనలో భాగంగా మంత్రి దామోదర రాజనర్సింహ ఝరాసంఘం మండలం బర్దిపూర్ లో రూ. 2.5 కోట్ల జాతీయ ఆరోగ్య మిషన్ నిధులతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన చేశారు. నియోజకవర్గ బర్దిపూర్ లో ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మాజీ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్ , మాజీ మంత్రి డాక్టర్ ఏ. చంద్రశేఖర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, అసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ఆర్ డి ఓ రాజు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు , పాల్గొన్నారు.

## సీఎంఆర్ పూర్తి చేయకపోతే
# చర్యలు తప్పవు



మొదటిపేజీ తరువాయి...

రైతుల నుండి ప్రభుత్వ పరంగా కొనుగోలు చేసి సమకూర్చిన ధాన్యాన్ని వేగవంతంగా మిల్లింగ్ జరుపుతూ ఈ నెలాఖరు లోగా నిర్దేశిత కోటాకు అనుగుణంగా కస్టమ్ మిల్లింగ్ రైస్ నిల్వలను భారత ఆహార సంస్థకు చేరవేయాలని రైస్ మిల్లర్లకు సూచించారు.ఈ విషయంలో నిర్లక్ష్యానికి తావు కల్పిస్తూ, నిబంధనలను ఉల్లంఘించే రైస్ మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు కూడా వెనుకాడబోమని కరాఖండీగా తేల్చిచెప్పారు.

సీఎంఆర్ కేటాయింపుల్లో జాప్యాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తున్నందున, ఇకపై మిల్లర్ల అలసత్వాన్ని తాము ఎంత మాత్రం ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. జిల్లాలోని రైస్ మిల్లులలో సీ.ఎం.ఆర్ కేటాయింపుల పట్ల నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అవసరమైతే ధాన్యాన్ని కొనుగోలు చేసి అయినా నిర్ణీత గడువులోపు లక్ష్యానికి అనుగుణంగా సీఎంఆర్ డెలివరీ చేయాలని మిల్లర్లకు తేల్చి చెప్పారు.

జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గల అన్ని రైస్ మిల్లులలో తప్పనిసరిగా పూర్తి స్థాయి సామర్థ్యానికి అనుగుణంగా కస్టమ్ రైస్ మిల్లింగ్ జరుపుతూ, ఈ నెలాఖరు లోపు ఎఫ్ సీ ఐ కి నిల్వలు చేరవేయాలని తెలిపారు. ఈ సమావేశంలో, సివిల్ సప్లయ్ జిల్లా మేనేజర్ హరికృష్ణ , డి సి ఎస్ ఓ బ్రహ్మారావు , రైస్ మిల్లర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో...
# ఎమ్మెల్యే దుర్మరణం

**కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి హరీష్ రావు**

- ఔటర్ రింగ్ రోడ్డుపై ఘోర రోడ్డు ప్రమాదం
- వాహనాన్ని ఓవర్ టేక్ చేస్తున్న క్రమంలో దుర్ఘటన
- మరో వ్యక్తికి తీవ్ర గాయాలు
- శుక్రవారం తెల్లవారుజామున ఘటన





మొదటిపేజీ తరువాయి...

సంఘటన సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు హుటాహుటిన పటాన్ చెరు చెరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించి లాస్య మృతదేహానికి నివాళులర్పించారు. సంగారెడ్డి జిల్లా అడిషనల్ ఎస్పీ సంజీవరావు, పటాన్ చెరు డీస్పీ రవీందర్ రెడ్డిలు తెలిపిన వివరాల ప్రకారం.కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత శుక్రవారం రాత్రి సదాశివపేట వద్ద గల దర్గాను సందర్శించి తిరిగి ఇంటికి వెళ్లారు. తెల్లవారుజామున తన పిఏ ఆకాష్ తో కలిసి ఔటర్ రింగ్ రోడ్డు మీదగా సంగారెడ్డి వైపు వెళ్తుండగా, పటాన్ చెరు మండల పరిధిలోని సుల్తాన్ పూర్ – ముత్తంగి టోల్ గేట్ల మధ్యలో వాహనాన్ని ఓవర్టేక్ చేసే క్రమంలో వాహనాన్ని ఢీ కొట్టి అదే వేగంతో రైలింగ్ ను ఢీ కొట్టారు. వాహనంలో ముందు సీట్లో కూర్చున్న లాస్య నందితకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే 20 నిమిషాల లోపు పటాన్ చెరు లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకువచ్చాక అప్పటికే ఎమ్మెల్యే చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారని చెప్పారు. పిఏ ఆకాష్ కు ఒక కాలు విరిగి తీవ్ర గాయాల పాలయ్యాడు. తీవ్రంగా గాయపడిన పిఏ ఆకాష్ నీ మియాపూర్ లోని మరో ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారని పేర్కొన్నారు. సమాచారం అందుకున్న రాష్ట్ర మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు హుటా హుటిన ఆస్పత్రికి చేరుకుని లాస్య మృతదేహానికి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం హైదరాబాద్ లోని గాంధీ అసుపత్రికి తరలించారు.



# మెడికల్ ఆఫీసర్,డేటా మేనేజర్, ఫార్మసీస్ట్ పోస్టులకు దరఖాస్తులు

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; జిల్లా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లోని ఏఆర్టీ సెంటర్ లో మెడికల్ ఆఫీసర్,డేటా మేనేజర్ , ఫార్మసీస్ట్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనిల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.పోస్టులు పూర్తిగా కాంట్రాక్ట్ ప్రతిపాదన ఉంటాయి, బదిలీలు చేయబడవు.మెడికల్ ఆఫీసర్ (01) అర్హత ప్రమాణాలు:- ఆర్ట్ మెడికల్ ఆఫీసర్ ఎం.ఓ ఎంబిబిఎస్ అయి ఉండాలి,అతను/ఆమె కంప్యూటర్ పరిజ్ఞానంతో ఎమ్మెస్ ఆఫీస్ ఇంటర్నెట్ వినియోగం ,ఎలక్ట్రానిక్ మెయిల్ అయి ఉండాలి (అతడు/అమె 65 ఏళ్ల వయస్సు పరిమితిని మించకూడదు) ఏకీకృత వేతనం రూ.(72,000/-నెలకు).డేటా మేనేజర్ అర్హత ప్రమాణాలు:-గ్రాడ్యుయేట్ ప్రాధ్యానముగా కంప్యూటర్స్ /గణితం/గణాంకాలు/బిజినెస్ మేనేజ్మెంట్/అడ్మినిస్ట్రేషన్ లేదా సంబంధిత సబ్జెక్టులలో , కంప్యూటర్, ఎమ్మెస్ ఆఫిస్, ఇంటర్నెట్ వినియోగం, ఎలక్ట్రానిక్ మేనేజ్ పై నైపుణ్యం కలిగి ఉండాలి. డేటా మేనేజ్మెంట్ లో శిక్షణ, అనుభవం ఉన్న అభ్యర్థులు, ఆరోగ్య సంబంధిత సాఫ్ట్ వేర్ కు సంబంధించిన పని పరిజ్ఞానం ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.ఏకీకృత వేతనం రూ.(21,000/-నెలకు) ఫార్మసిస్ట్ (01)అర్హత ప్రమాణాలు:-ఫార్మసిస్ట్ గుర్తింపు పొందిన సమస్త నుండి ఫార్మసీలో డిగ్రీని కలిగి ఉండాలి ,డిగ్రీ ఉన్న అభ్యర్థి అందుబాటులో లేకుంటే ఆరోగ్య సంరక్షణ సంస్థలు 3 సంవత్సరాల అనుభవం ఉన్న ఫార్మసీలో డిప్లొమా హోల్డర్ ను పరిగణించవచ్చు.అతను/ఆమె రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్ లో రిజిస్టర్ అయి ఉండాలి.అభ్యర్థికి ఎమ్. ఎస్ ఆఫీస్ ఇంటర్నెట్, ఎలక్ట్రానిక్ మెయిల్ వినియోగంప్తె పని పరిజ్ఞానంతో కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి.ఏకీకృత వేతనం రూ.(21,000/-నెలకు)ప్రచురణ తేదీ నుండి పైచిరునామాకు 15రోజుల లోపు స్వీకరించడం జరుగుతుంద న్నారు.ఆసక్తి దరఖాస్తు దారులు క్రింద తెలిపిన చిరునామాకు అందజేయాలని డాక్టర్ అనిల్ కుమార్ తెలిపారు .ది సూపరింటెండెంట్ రూమ్ నెంబర్ 9, ఏ.ఆర్.టి సెంటర్,గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, సంగారెడ్డి.

# ఘనంగా సమ్మక్క సారక్క జాతర

## బోనం సమర్పించిన రాకేష్ పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు



అమీన్ పూర్ మేజర్ న్యూస్. : సమ్మక్క సారక్క జాతర అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలో ధర్మకర్తల మండలి అధ్యక్షులు నీలం బిక్షపతి ముదిరాజ్ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా జాతర జరుగుతున్నది ఈ జాతరలో ప్రజా ప్రతినిధులు వీఐపీలు తదితరులు పాల్గొని అమ్మవారి అనుగ్రహాన్ని పొందుతున్నారు. శుక్రవారం నాడు మున్సిపాలిటీ పరిధిలోని మారుతి హిల్స్ బంధన్ కోమ్ బైండ్ల శరత్ కుమార్ ఆధ్వర్యంలో రాకేష్ అమ్మవారు లకు బోనం ను సమర్పించారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో ధర్మకర్తలి మండలి అధ్యక్షులు నీలం బిక్షపతి ముదిరాజ్ మాట్లాడుతూ అమీన్ పూర్ మున్సిపాలిటీలో గత 20 సంవత్సరాలుగా సమ్మక్క సారక్క జాతరని నిర్వహిస్తున్నామని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అవుతున్నారని అన్నారు ఈ సంవత్సరం జాతర సందర్భంగా అమీన్ పూర్ మున్సిపాలిటీలో మూడు రోజులుగా జాతర కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నామని అన్నారు శుక్రవారం నాడు పౌర్ణమి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవార్లకు పూజలు నిర్వహించారు. శనివారంతో ఈ యొక్క జాతర కార్యక్రమం ముగిస్తుందని మేడారం వెళ్లని భక్తులు అమీన్ పూర్ మున్సిపాలిటీలో అమ్మవార్లను దర్శించుకోవచ్చని అన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రుణాలను సకాలంలో చెల్లించాలి



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : రుణాలను పొందిన మహిళలు సకాలంలో తిరిగి వాటిని చెల్లించాలని డీసీసీబి మేనేజర్ ఖలీమొద్దీన్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక శక్తి భవనంలో మహిళా సంఘాలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రుణాలను సకాలంలో వాయిదా రూపంలో చెల్లిస్తేనే వాటిని తిరిగి పొందడానికి అవకాశం ఉంటుందని అన్నారు. రుణాలు చెల్లించని సంఘాలు భవిష్యత్తులో తిరిగి పొందే అవకాశాన్ని కొల్పోతాయని పేర్కొన్నారు. బ్యాంకులకు నిరంతర లావాదేవీలు జరిగితేనే వ్యవస్థ సక్రమంగా కొనసాగుతుందని ఇందుకు ఖాతాదారులు సహకరించాలని సూచించారు. ఈ సమావేశంలో ఏపీఎం గోపాల్, సీసీలు నిరంజన్, యోహన్, సునీత తదితరులు పాల్గొన్నారు.

# కోవూరి సంగన్న జన్మదిన వేడుకల్లో పాల్గొన్న పులిమామిడి రాజు

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ మెదక్ పార్లమెంట్ కన్వీనర్ కోవూరి సంగమేశ్వర్ గారి జన్మదిన శుభ సందర్భంగా సంగారెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ పులిమామిడి రాజు శాలువాతో సన్మానించి, పుష్పగుచ్చాన్ని అందిందించి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది. అన్న గారు బీజేపీ పార్టీ లో గత 30 సంవత్సరాల నుండి సేవచేస్తున్నారని, అయోధ్య కారసేవక్ కు వెళ్లి వచ్చారని ఇంతటి గొప్ప వ్యక్తికి ఆయురారోగ్యాలను అందించాలని మనస్పూర్తిగా ఆ భగవంతుణ్ణి కోరుకుంటూన్నాని పులిమామిడి రాజు తెలియ జేశారు. ఇట్టి కార్యక్రమంలో పీఎంర్ యువసేన నాయకులు రాగం అనిల్ కుమార్, గుణాకర్, చిన్న, తాలెల్మ రాము,



కొండాపురం లక్ష్మణ్ , నల్ల సాయి కిరణ్ సోమశంకర్ పాల్గొన్నారు.

# వివేకానంద విద్యాలయంలో స్వయం... పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు

రామాయంపేట మేజర్ న్యూస్: రామాయంపేట పట్టణంలోని వివేకానంద విద్యాలయంలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ గా హిమాని, డిప్యూటీ డిఈఓ గా ఆనంద్ రాజ్, ఎంఈఓ గా అశ్విత, ప్రధానోపాధ్యాయురాలుగా అమృత వర్షిని వ్యవహరించారు. అనంతరం బోధనలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ ఏ రామ్ కుమార్ బహుమతులను అందజేశారు. విద్యార్థులను, ఉపాధ్యాయులు రాంప్రసాద్, రవీందర్, రవికాంత్, నరేందర్, అరుణాదేవి,శేఖర్,భరత్, నిమిష, దివ్య, స్వాతి, పద్మ తదితరులు అభినందించారు.



# ఉన్నతమైన లక్ష్యాల కోసం జీవించాలి

## -మండల విద్యాధికారి, డి అంజయ్య

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలోని సిద్ధాపూర్ కాలనీలో కస్తూరిబా పాఠశాలలో బాలికలకు పరీక్షల భయం లేకుండా ఏవిధంగా వ్రాయాలి,శారీరక ప్రశాంతతతో పాటు మానసిక ప్రశాంతత ఏవిధంగా ఉండాలని సంగారెడ్డి బ్రహ్మకుమారిస్ సంస్థ వారు శిక్షణ ఇచ్చారు. జీవితంలో ఉన్నతమైన లక్ష్యాల కోసం కృషి చేయాలని,కష్టాలను ఎదుర్కొని ముందుకు వెళ్లిన వారే విజయం సాధిస్తారని మండల విద్యాధికారి డి.అంజయ్య తెలిపారు. బాలికల పరీక్షాల సమయంలో కాకుండా నిరంతరంగా చదివి,బట్టి విధానం కాకుండా, అంశాల వారీగా చదివి అర్థం చేసుకొని,మంచి ఆహారం, మంచి నిద్ర తీసుకొని పరీక్షలకు వ్రాయాలని బ్రహ్మకుమారిస్ సంస్థ సిస్టర్ రాధిక తెలిపారు. సకారాత్మక ఆలోచనలు ఏర్పరుచుకొని రోజు కొంత సమయం మెరుగు మెడిటేషన్ చేసినట్లయితే ప్రశాంతమైన జీవితం ఉంటుందని బ్రహ్మకుమారి సంస్థ సిస్టర్ గంగా తెలిపారు. విద్యార్థులకు మెడిటేషన్ నేర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్.ఓ లత,సిఆర్టిలు, సిఆర్పి రాజేశ్వర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




# సిద్ధిపేట నూతన కలెక్టర్‌గా మిక్కిలినేని మను చౌదరి

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సిద్ధిపేట కలెక్టర్‌గా పనిచేసిన ప్రశాంత్ జీవన్ పాటిల్ ప్రభుత్వ స్పెషల్ సెక్రెటరీ గా బదిలీ కావడంతో ఆయన స్థానంలో కామారెడ్డి జిల్లా అడిష్ నల్ కలెక్టర్ గా పనిచేసిన మిక్కిలినేని మను చౌదరి సిద్ధిపేట జిల్లాకు నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టనున్నారు.



# పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా





మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; జిల్లాలో పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా పాలనాధికారి రాజర్షి షా కోరారు.కలెక్టర్ కార్యాలయం లోని కలెక్టర్ ఛాంబర్ లో శుక్రవారం వివిధ శాఖల అధికారులతో పరీక్షలు నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ పరీక్షా కేంద్రాలను శుభ్రం చేయించాలని, తాగునీటి వసతి కల్పించాలని వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు.పరీక్షల సమయాలకు అనుగుణంగా ఆర్టీసీ బస్సులు నడిపించాలని, పరీక్ష వేళల్లో మరియు రాత్రి వేళల్లో విద్యుత్ కోతలు లేకుండా ఆయా అధికారులు చూసుకోవాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్ గాని, ఇతర ఎలక్ట్రానిక్ సామాగ్రిని గాని తనతో సహా ఏ ఒక్క అధికారికి అనుమతి లేదని తెలియజేశారు. గంట ముందే చేరుకోవాలి.పదవ తరగతి పరీక్షలు వచ్చే నెల మార్చి 18 నుండి ఏప్రిల్ 2 వరకు నిర్వహించనున్నట్లు పాలనాధికారి రాజర్షి షా తెలిపారు. పరీక్షలు ఉదయం గం. 09:30 ని. నుండి మధ్యాహ్నం గం.12: 30 ని. వరకు నిర్వహిస్తారని తెలిపారు.ఈ సంవత్సరం జనరల్ సైన్స్ పేపర్ ను రెండు రోజులు పేపర్ 1 మరియు పేపర్ 2 గా నిర్వహిస్తారని తెలిపారు. తేదీ 26.03.2024 నాడు జనరల్ సైన్స్ పేపర్ 1 (ఫిజికల్ సైన్స్) 28.03.2024 నాడు పేపర్ 2 (బయలాజికల్ సైన్స్) ఉంటుందని ఇవి ఉదయం గం. 9:30 నుండి గం. 11:00 వరకు మాత్రమే ఉంటాయని ఈ మార్పును విద్యార్థులు గుర్తించాలని తెలియజేశారు. ఎటువంటి ఒత్తిడికి లోను కాకుండా గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.జిల్లాలో మొత్తం పదివేల మూడు వందల మంది విద్యార్థులకు గాను 68 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయని తెలియజేశారు. సప్లమెంటరీ విద్యార్థుల 89 మందికి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, మెదక్ లో కేంద్రం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు పాలనాధికారి రమేష్, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రొఫెసర్ రాధా కిషన్, డిఎస్ఓ రాజిరెడ్డి, ఏఎంవో సుదర్శనమూర్తి, అడిషనల్ ఎస్పీ మహేందర్, ఆర్టీసీ డిఎం సుధా, మెడికల్ ఆఫీసర్ నవీన్, ఎలక్ట్రిసిటీ ఏఈ మోహన్ బాబు, తపాలాధికారి దౌలత్ బాషా, డిటివో సాయిలు, ఆర్ టి ఏ రిచర్డ్ ,సంబంధిత శాఖ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

# యస్.సి. స్టడీ సర్కిల్‌లో గ్రూప్ వన్ కోసం శిక్షణ

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; రాష్ట్రంలోని 12 జిల్లా కేంద్రాలలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న స్టడీ సర్కిల్స్‌లో గ్రూప్-వన్ మరియు ప్రభుత్వంచే భర్తీ చేయబడే ఇతర ఉద్యోగాల పోటీపరీక్షల శిక్షణ కొరకు నోటిఫికేషన్ నేడు అనగా 23.02.2024 తేదీన జారీ చేయబడిందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి విజయ లక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.ఒక్కొక్క స్టడీ సర్కిల్ నందు 100 మందికి రెసిడెన్షియల్ కోచింగ్ ఇవ్వబడుతుంది. ఇందులో ఎస్సీలకు 75 శాతం, ఎస్టీలకు 10 శాతం, బీసీలకు 15 శాతం సీట్లు ఉంటాయి. మొత్తంగా 33% సీట్లు మహిళలకు, 5 శాతం సీట్లు వికలాంగులకు రిజర్వ్ చేయబడ్డాయి. భోజనం, వసతి, ఉత్తమ ఫ్యాకల్టీతో శిక్షణ, స్టడీ మెటీరియల్స్, డిజిటల్ క్లాసులు, రెఫరెన్సుకై వందలాది పుస్తకాలు, నిరంతర మూల్యాంకనకై వారాంతపు పరీక్షలు మొదలగునవి కలిగిన ఈ శిక్షణ ఐదు నెలలపాటు కొనసాగుతుంది.ఈ స్టడీ సర్కిల్లలో ప్రవేశానికై ఎంపిక, పోటీ పరీక్ష ద్వారా నిర్వహించబడుతుంది. అట్టి పరీక్షకై నేటి నుంచి అనగా ఫిబ్రవరి 23, 2024 నుండి, స్టడీ సర్కిల్ వెబ్సైట్ http://tsstudycircle.co.in/ నందు దరఖాస్తు చేసుకొనవచ్చును. దరఖాస్తు చేసుకునేందుకు ఆఖరి తేదీ మార్చి 6, 2024. పరీక్ష యొక్క హాల్ టికెట్లు మార్చి 7వ తేదీ నుంచి డౌన్లోడ్ చేసుకోవచ్చును. పోటీ పరీక్ష మార్చి 10, 2024 నాడు ఉదయం 11.00 గంటలు నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు స్టడీసర్కిల్స్ ఉన్న జిల్లా కేంద్రాలలో నిర్వహించబడుతుంది. ఆయా జిల్లా స్టడీసర్కిల్ పరిధిలో ఉత్తీర్ణత పొంది మెరిట్ సాధించిన 100 మందిని (రిజర్వేషన్లను వర్తింపజేస్తు) శిక్షణ కొరకు ఎంపిక చేయడం జరుగుతుంది. శిక్షణ మార్చి 18, 2024 నుంచి మొదలై ఆగస్టు 17, 2024 న ముగుస్తుందని తెలిపారు.ఎంపిక అయినవారికి, అట్టి సమాచారం వారి మొబైల్ కి ఫోన్ ద్వారా మెసేజ్ ద్వారా వాట్సాప్ ద్వారా తెలియజేయబడుతుంది. మెయిల్ కూడా పంపించబడుతుంది. అంతే కాకుండా ఎంపికైన వారి వివరాలు స్టడీ సర్కిల్ లోనూ, ఆయా జిల్లాల జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయంలోనూ, సహాయ సాంఘిక సంక్షేమ అధికారి కార్యాలయంలోనూ నోటీసు బోర్డుపై ఉంచబడతాయి.యస్.సి., యస్.టి., బి.సి (మైనారిటీలతో సహా) కులాలకు చెందిన, నలభై నాలుగేళ్ళలోపు వయసు కలిగిన, డిగ్రీ పరీక్ష ఉత్తీర్ణులైన, సంవత్సరానికి మూడులక్షల లోపు కుటుంబ ఆదాయం కలిగిన అభ్యర్థులు ఈ ప్రవేశపరీక్షకై దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని చెప్పారు.కాబట్టి అర్హులైన, ఆసక్తి కలిగిన అభ్యర్థులందరూ 1) కులం సర్టిఫికెట్ 2) ఒక సంవత్సరం నిండనటువంటి ఆదాయం సర్టిఫికెట్ 3) డిగ్రీ సర్టిఫికెట్ 4) వయసును తెలిపే పదో తరగతి సర్టిఫికెట్ 5) ఆధార్ కార్డు 6) పాస్‌పోర్ట్ సైజు ఫోటోగ్రాఫ్ 7) అంగవైకల్యం సర్టిఫికెట్ (వర్తించేవారికి మాత్రమే) లను సిద్ధం చేసుకుని స్టడీ సర్కిల్ వెబ్సైట్ http://tsstudycircle.co.in/ నందు అప్లై చేసుకోవాల్సిందిగా జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి తెలియజేశారు.

# పిఎంపి డాక్టర్స్ ప్రధాన కార్యదర్శిగా నరేష్

తూప్రాన్ :మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్స్ మరియు రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషనర్స్ (పి.ఎం.పి ఆర్ఎంపి) అసోసియేషన్ తూప్రాన్ మండల శాఖ ప్రధాన కార్యదర్శిగా నర్సిగల్ల నరేష్ ఎన్నికయ్యారు. శుక్రవారం లోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు వద్యారం రమేష్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో డాక్టర్ నరేష్ కు ప్రధాన కార్యదర్శి పదవిని అప్పగించారు. మండల కమిటీ గౌరవాధ్యక్షుడిగా సర్గల శ్రీనివాస్ ఎన్నికయ్యారు.



# వనంలో సమ్మక్క సారక్క జనం జాతర

- సమ్మక్క సారలమ్మ జాతరకు పోటెత్తిన భక్తజనం
- గంటల కొలది క్యూలైలో వేచి ఉన్న భక్తులు
- వనదేవతలకు మొక్కులు సమర్పించుకున్న భక్తజనం
- లక్షకు పైగా హాజరైన భక్తజనం
- మూడు గంటల పాటు ట్రాఫిక్ ఇబ్బందులు
- ముగిసిన సమ్మక్క సారలమ్మ జాతర

కోహెడ సూర్య మేజర్ న్యూస్:కోహెడ మండలంలోని పరివేద, వింజపల్లి, తంగళ్ళపల్లి గ్రామ శివారు మోయ తుమ్మెద నది తీరాన వెలసిన సమ్మక్క సారలమ్మ జాతర జనసంద్రమైంది దాదాపు లక్షల పైగా భక్తులు హాజరై మినీ మేడారాన్ని తలపించింది వివిధ రకాల వాహనాల ద్వారా సమ్మక్క జాతరస్థలానికి చేరుకుని వనదేవతలైన సమ్మక్క సారలమ్మను దర్శించుకుని మొక్కులు సమర్పించుకున్నారు బుధవారం నుండి భక్తులు చిన్న పెద్ద తేడా లేకుండా అమ్మవార్ల వద్దకు చేరుకొని, బుధవారం బిడ్డసారాలమ్మ గద్దెకురాగా అలాగే గురువారం తల్లి సమ్మక్క రావడంతో భక్తులు శుక్రవారం నుండి అమ్మవార్లను దర్శించుకున్నారు జాతరకు మునుపెన్నోడు లేనివిధంగా భక్తులు రావడంతో రాకపోకలకు తీవ్ర ఆటంకం కలిగింది కమిటీ సభ్యులు పోలీసుల జోక్యంతో ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించారు జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హుస్నాబాద్ సిఐ ఎర్రల కిరణ్, స్థానిక ఎస్సై సిహెచ్ తిరుపతి,పర్యవేక్షించారు ,తెలంగాణ రవాణా శాఖ, మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరై మొక్కలు సమర్పించుకున్నారు, ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్, జడ్పీటీసీ, నాగరాజు శ్యామల,తాజా మాజీ సర్పంచ్ పాము నాగేశ్వరి శ్రీకాంత్, ఎంపీటీసీ కొనే శేఖర్, లు హాజరై మొక్కలు సమర్పించారు మునిపెన్నడూ లేనివిధంగా జాతరలో విద్యుత్ లైట్లు ఏర్పాటు చేశారు చుట్టుకొండలు కొండల పక్కనే సెలయేరు, పక్కన సింగరాయ ప్రాజెక్టు ఉండడంతో భక్తులు రెండు రోజులపాటు ఇక్కడే సేద తీరారు శుక్రవారం సాయంత్రం వివిధ రకాల వాహనాలు ద్వారా తిరుగు ప్రయాణమయ్యారు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు వారి వారి మొక్కలను సమర్పించుకున్నారు అలాగే తంగళ్ళపల్లి గ్రామం తో పాటు పరివేద,వింజపల్లి గ్రామాలలో జరిగిన సమ్మక్క సారలమ్మ జాతరకు భక్తులు హాజరై ముక్కులు సమర్పించుకున్నారు.

# సమ్మక్క సారలమ్మ దేవతలను దర్శించుకున్న

**– ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్**



కోహెడ సూర్య మేజర్ న్యూస్ మండలం తంగళ్ళపల్లి గ్రామం ఎంపీటీసీ కోనే శేఖర్ మాజీ సర్పంచ్ పాము నాగేశ్వరి శ్రీకాంత్ ఆహ్వానం మేరకు కోహెడ ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్ జడ్పిటిసి నాగరాజు శ్యామల మధుసూదన్ రావు తంగళ్ళపల్లి గ్రామంలో వెలిసిన సమ్మక్క సారలమ్మ దేవతలను వారు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఎంపీపీ కొక్కులకీర్తి సురేష్ మాట్లాడుతూ తంగళ్ళపల్లి గ్రామంలో కొలువుదీరిన సమ్మక్క సారలమ్మలను దర్శించుకుంటే ఇక్కడ మొక్కిన మొక్కలు నెరవేరుతాయని కోహెడ మండలంలోని గ్రామాల ప్రజలందరూ సుఖ సంతోషాలతో చల్లగా పాడి పంటలతో ఉండాలని సమ్మక్క సారలమ్మను కోరుకున్నారు.కార్యక్రమంలో సమ్మక్క సారలమ్మ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# గుండెపోటుకు గురైనప్పుడు ప్రతి క్షణమూ విలువైనదే

## ఏఐజీ ఆస్పత్రి కన్సల్టెంట్ వైద్యురాలు డాక్టర్ పాశం మేధారెడ్డి







పటాన్ చెరు మేజర్ న్యూస్ : ఎవరైనా వ్యక్తి గుండెపోటుకు గురై కుప్పకూలినప్పుడు ప్రతి క్షణమూ విలువైనదని , గుండె పునర్జీవనం కోసం తక్షణమే ప్రయత్నించాలంటూ, ఆయా మెళకువలను ఏఐజీ ఆస్పత్రి కన్సల్టెంట్ వైద్యురాలు డాక్టర్ పాశం మేధారెడ్డి చేసి చూపారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ 'బేసిక్ బెస్ట్ సపోర్ట్ (బీఎల్ఎస్), ప్రథను చికిత్స' అనే అంశంపై శుక్రవారం నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఆమె ప్రధాన వక్తగా, శిక్షకురాలిగా పాల్గొన్నారు. భారత ఫార్మాస్యూటికల్ అసోసియేషన్ విద్యార్థి విభాగం (ఐపీఏ-ఎస్ఫ్), ఏఐజీ ఆస్పత్రి, గీతం ఫార్మసీ విద్యార్థుల సంఘం (జీపీఎస్) సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆమె బీఎల్ ఎస్ ప్రథమ చికిత్స పద్ధతులపై సమ్మగ ప్రసంగం చేసి, వాటిని ప్రదర్శించి చూపారు. గుండెపోటు వచ్చినప్పుడు సీసీఆర్ నిర్వహణ పద్ధతి, తక్షణం స్పందించే తీరు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సీసీఆర్ చేసే విధానం, సమయానుకూల జోక్యం వంటి వాటి ప్రాముఖ్యతను వివరించారు. గుండెపోటుకు గురైనప్పుడు గోల్డెన్ అవర్ గురించి చెబుతూ, తొలి నిమిషంలో గుండె నొక్కుకుంటూ చికాకుగా కనిపిస్తారని, నాలుగు నిమిషాల లోపు మెదడు దెబ్బతినదని, అరు నిముషాల లోపు అ ప్రమాదం తప్పదని, పది నిమిషాల తరువాత తీర్చలేని నష్టం జరుగుతుందని చెప్పారు. గుండెపోటుకు గురైన వ్యక్తి ప్రతిస్పందనను ముందుగా తనిఖీ చేయాలని, అత్యవసర ప్రతిస్పందన వ్యవస్థలను అందుబాటులోకి తేవాలని (108కి లేదా ప్రైవేటు అంబులెన్స్కు ఫోన్ చేయడం), శ్వాస-నాడీ స్పందన లేనప్పుడు సీసీఆర్ చేయాలని డాక్టర్ మేధ సూచించారు. సీపీఆర్ పద్ధతులపై ఆచరణాత్మక ప్రదర్శనలను చేసి చూపారు. ఛాతీపై ఉన్న బట్టలను తొలగించి, రెండు చేతులు వంపు లేకుండా నిటారుగా పెట్టి నొక్కాలని, ముప్పై సార్లు నొక్కాక, రెండు మార్లు రోగి నోటిలోకి గాలిని ఊదాలని, అది కొనసాగిస్తూనే ఉండాలని సూచించారు. ఒకరు ఎక్కువ సేపు సీపీఆర్ చేయలేరు కాబట్టి, అందుబాటులో ఉన్నవారు రోగి నుంచి ప్రతిస్పందన వచ్చేవరకు ప్రయత్నిం చాలన్నారు. అలాగే ఈ మధ్య బహిరంగ ప్రదేశాలలో అందుబాటులో ఉంచుతున్న ఎక్స్ టర్నల్ డీసిబ్రిలేటర్ల వినియోగించే (షాకిచ్చే) విధానాన్ని చూపారు. అధ్యాపకులు, విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ఆమె జవాబులిచ్చారు. స్కూల్ ఆఫ్ ఫార్మసీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బప్పాదిత్య ఛటర్జీ అతిథిని స్వాగతించగా, డాక్టర్ గూడి శ్రీకాంత్ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ఇందులో ఏఐజీ ఆస్పత్రికి చెందిన డాక్టర్ మరియం, వికాస్, అశోక్ తో పాటు పలువురు గీతం అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు. వారందరికీ సర్టిఫికెట్లను ప్రధానం చేశారు.

# పదవ తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

– అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్



రాయపోల్, మేజర్ న్యూస్: పట్టుదల, క్రమ శిక్షణ, అంకితభావంతో చదివితే విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. మండలంలోని బేగంపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ డే సందర్భంగా ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని సి.వి.రామన్ విగ్రహావిష్కరణను శుక్రవారం సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్, ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రముఖులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి పట్టుదల ఆలోచన క్రమశిక్షణ ఉండాలన్నారు. గొప్ప వ్యక్తులను చూసి ఈర్ష పడకుండా వారు ఎలా ఎదిగారో చూసి నేర్చుకోవాలన్నారు. గతంలో పూర్వీకులకు చదువుకునేందుకు సౌకర్యాలు లేవనీ, ఇప్పుడు అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని వాటిని విద్యార్థులు సమర్థవంతంగా వినియోగించుకోనీ చదువుకోవాలని కోరారు. ఉన్నతంగ చదువుకుంటేనే సమాజంలో విలువ గౌరవం ఉంటుందన్నారు. ఇరవై ఏళ్లు కష్టపడితే మరో ఏనాభై ఏళ్లు బాగుపడతారన్నారనీ, సమాజంలో ఉన్నందుకు ఉన్నతమైన చదువు చదివి ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు రిటర్న్ గిఫ్ట్ ఇవ్వాలని విద్యార్థులను కోరారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సైన్స్ స్టాళ్లను అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్ పరిశీలించారు పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పారితోషకం అందించారు. అంతకుముందు విద్యార్థులు చేసిన నృత్యాలు, అతిథులు మంత్రముగ్ధులయ్యారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బాలయ్య, ఎంఈఓ నర్సమ్మ, స్పెషల్ ఆఫీసర్ చంద్రప్రకాష్, ఎంపిటిసి వెంకటయ్య, మాజీ సర్పంచ్ ప్రవీణ్, ఎంపీఓ సత్యనారాయణ రెడ్డి, ఏటీఎం దుర్గాప్రసాద్ వడ్డేపల్లి ప్రధానోపాధ్యాయులు చంద్రయ్య, ఉపాధ్యాయ బృందం, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మను దర్శించుకున్న ప్యాక్స్ చైర్మన్

బెజ్జంకి,సూర్యన్యూస్: మండల పరిధిలోని వడ్లూరు గ్రామంలో సమ్మక్కసారలమ్మ వనదేవతలను శుక్రవారం బెజ్జంకి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కమిటీ చైర్మన్ తన్నీరు శరత్ రావు దంపతులు దర్శించుకుని ప్రత్యేక ముక్కులు చెల్లించుకున్నారు.కార్యక్రమంలో గ్రామస్తులు,నాయకులు పాల్గొన్నారు



# రమేష్ సేవలు మరువలేనివి



కంగ్టి మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన కంగ్టి మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న రమేష్ అకాల మరణం పొందారు. విదుల నిర్వహణలో మండల ప్రజలకు అంకిత భావం, సమయ పాలన పాటించి ఉద్యోగం వృత్తిలో అందరితో కలిసి మెలసి ఉండేవారని గుర్తు చేశారు. రమేష్ అకాల మరణం వార్త విన్న మండల ప్రజలు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రమేష్ సేట్ తడ్కల్ గ్రామానికి వారు.

# రైతులపై కాల్పులు అనైతిక చర్య

-సీపీఐ మండల కార్యదర్శి రూపేష్

-రైతు మృతిపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్.



బెజ్జంకి,సూర్యన్యూస్: పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడం సహా పలు డిమాండ్లతో పంజాబ్,హరియాణా రైతులు'దిల్లీ ఛలో ' కార్యక్రమం చేపట్టగా శాంతియుతంగా నిరసన చేపట్టిన రైతులపై పోలీసుల కాల్పులు అనైతిక చర్య అని కాల్పుల్లో యువ రైతు శుభకరణ్ సింగ్ మృతి చెందడం బాధాకరమని రైతు మృతిపై సుప్రీంకోర్టు న్యాయమూర్తితో న్యాయ విచారణ జరిపించాలని సీపీఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్ డిమాండ్ చేశారు.శుక్రవారం మండల కేంద్రంలో పత్రిక సమావేశంలో రూపేష్ మాట్లాడారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం అన్నదాతల న్యాయమైనా డిమాండ్లపై స్పందించి పంటల మద్దతు ధరకు చట్టభద్ధత కల్పించి..యువ రైతు శుభాకరణ్ మృతిపై సుప్రీంకోర్టు జడ్జిచే విచారణ జరిపించి.రైతు కుటుంబానికి పరిహారం చెల్లించాలని బోనగిరి రూపేష్ డిమాండ్ చేశారు.కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తు పాలనా సాగిస్తున్న మోడీ ప్రభుత్వానికి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలే తగిన గునపాఠం చెప్తారన్నారు.

# ఘనంగా శ్రీ సంత్ గాడ్గే బాబా జయంతి



ఝరాసంగం,మేజర్ న్యూస్: ఝరాసంగం మండలంలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం స్వచ్ భారత్ పితామహుడు,సంఘసంస్కర్త సంత్ గాడ్గే బాబా 148వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు.ఝరాసంగంలో కేతకి రజక సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గాడిగే బాబా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రజక సంఘం సీనియర్ నాయకులు, మాజీ బిసి కమిషన్ సభ్యుడు సి ఎచ్ దత్తు మాట్లాడుతూ శ్రీ సంత్ గాడ్గే బాబా జయంతి వేడుకలు జయంతి ఉత్సవాలు ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం మండల నాయకులు శ్రీశైలం,చి ఎచ్. రాజు, బహుజన సంఘర్షణ సమితి నియోజకవర్గ ఇంచార్జి రాయికోటి నర్సిములు, యూత్ సభ్యులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# స్కీమ్ లను సద్వినియోగం చేసుకోవాలి



మునిపల్లి మేజర్ న్యూస్ : ఖమ్మంపల్లి, పోల్కంపల్లీ, చిన్నచెల్మెడ, గ్రామ ప్రజలు, ఖమ్మంపల్లి గ్రామంలో ఉన్నటటువంటి పోస్ట్ ఆఫీసు ను సద్వినియోగం చేసుకోవాలని మీ గ్రామ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ కిషన్ సూచించారు . పోస్ట్ ఆఫీసు లో రకా రకాల స్కీములు ఉన్నాయన్నారు. ప్రమాద భీమా, జీవిత భీమా,తకువ ప్రీమియం చిఎక్కువ బోనస్ రూ. 500లతో సేవింగ్ ఖాతా ను, మినిమం రూ. 100తో రిక రింగ్ డిపాజిట్ ప్రతి ఇంట్లో ఇద్దరు ఆడ పిల్లల కు 10 సంవత్సరాల లోపు రూ. 250లతో సుకన్య సమృద్ధి అకౌంట్ ప్రారంభించవచ్చని వివరించారు. ఫీక్సిడ్ డిపాజిట్ తదితర పోస్ట్ ఆఫీసు కు చెందిన లాభదాయకమైన పొదుపు పతకాలు ఉన్నాయని ,సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఓక్రిడ్జ్ విద్యార్థులకు వివిధ విశ్వవిద్యాలయాల ఆఫర్లు



హైదరాబాద్, మేజర్‌న్యూస్ ః అకడమిక్ ఎక్సలెన్స్, విద్య పట్ల నిబద్ధతకు ప్రసిద్ధి చెందిన ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ (బాచుపల్లి) విద్యార్థులు ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయాల నుంచి ప్రారంభ ఆఫర్లు అందుకున్నారు. ఈ విజయం విద్యార్థుల అంకితభావం, విద్యా నైపుణ్యాలకు నిదర్శనంగా నిలుస్తుంది. ఉన్నత విద్యను అభ్యసించేందుకు అగ్రగామిగా నిలిపింది.

2023లో సీబీఎస్ఈ, ఐబీడీపీ విద్యార్థులు చాలా మంది ఇప్పటికే ఆయా సంస్థల నుంచి ఆఫర్లు వచ్చాయి. ఓక్రిడ్జ్ విద్యార్థులకు ఆఫర్లను అందించిన ప్రతిష్టాత్మక సంస్థలలో యూనివర్సిటీ ఆఫ్ మసాచుసెట్స్, అమ్హెర్స్ట్, యూనివర్సిటీ ఆఫ్ మిన్నెసోటా – ట్విన్ సిటీస్, వర్జీనియా కామన్వెల్త్ యూనివర్సిటీ, డ్రెక్సెల్ యూనివర్సిటీ, టెంపుల్ యూనివర్సిటీ, ఓపీ జిందాల్ యూనివర్సిటీ తదితర ఉన్నాయి. ఈ సందర్భంగా ఓక్రిడ్జ్ బాచుపల్లి సీబీఎస్ఈ కరికులమ్ హెడ్ షాలిని మాట్లాడుతూ ఈ విజయం గర్వించదగ్గ విషయం అన్నారు. విద్యార్థులు అందుకున్న ప్రారంభ విశ్వవిద్యాలయ ఆఫర్లు వారి అసాధారణ అకడమిక్ చతురత, అభ్యాసన పట్ల ఉన్న అంకితభావాన్ని ప్రతిబింబిస్తుందన్నారు.

ఈ సందర్భంగా ఓక్రిడ్జ్ బాచుపల్లిలోని అంతర్జాతీయ పాఠ్యప్రణాళిక హెడ్ అనురాధ మాట్లాడుతూ గ్లోబల్ అకడమిక్ ల్యాండ్‌స్కేప్‌లో ఈ విజయానికి ఎంతో ప్రాముఖ్యత కలదన్నారు. ఈ ఆఫర్లు విద్యార్థుల మేధస్సు, విమర్శనాత్మక ఆలోచనలను పెంపొందించడంలో ఓక్రిడ్జ్ నిబద్ధతకు తార్కాణమన్నారు. నేర్చుకోవడం పట్ల ఉన్న మక్కువను తెలియజేస్తుందన్నారు. ఈ విజయం విద్యార్థులను విద్యాపరంగానూ వ్యక్తిగతంగానూ సిద్ధం చేయడంతో పాటు ప్రపంచ స్థాయి విద్యను అందించడంలో పాఠశాల అచంచలమైన అంకితభావాన్ని ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఓక్రిడ్జ్ బాచుపల్లి ప్రిన్సిపాల్ బల్జీత్ ఒబెరాయ్ మాట్లాడుతూ విద్యార్థులు సాధించిన ఈ విజయాలపై అభినందించారు. విద్యార్థులు అందుకున్న ఈ ప్రారంభ విశ్వవిద్యాలయ ఆఫర్లు అసాధారణ ప్రతిభ, సంకల్పం, పట్టుదలను ప్రతిబింబిస్తున్నాయని తెలిపారు. ఎంతో గర్వంగా ఉందన్నారు.

డాక్టర్ కావాలనుకున్న డీపీ2 విద్యార్థి ఇషా మట్టా ప్రపంచంలోని 12 పైగా విశ్వవిద్యాలయాల నుంచి ఆఫర్లను అందుకుంది. ఈ సందర్భంగా ఇషా మాట్లాడుతూ ఓక్రిడ్జ్ ఒక మార్గదర్శకురాలిగా వ్యవహరించిందన్నారు. టీఈడీఎక్స్ వంటి ప్లాట్‌ఫారమ్‌లు, నాయకత్వ పాత్రలతో నాకు సాధికారత ఇచ్చిందన్నారు. ఇక్కడ ఎంతో నేర్చుకున్నానని తెలిపారు.

ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ బాచుపల్లి గురించి

ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్, బాచుపల్లి నార్డ్ ఆంగ్లియా ఎడ్యుకేషన్‌లో సభ్యుడు. ఇది 33 దేశాలలో 85 పాఠశాలలను కలిగి ఉంది. గ్లోబల్ నెట్‌వర్క్‌లో భాగంగా ఓక్రిడ్జ్ విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా విస్తరించి ఉన్న సంఘం నుంచి ప్రయోజనం పొందుతారు. విస్తృతమైన వనరులతో పాఠశాలలు అత్యుత్తమ బోధన, అభ్యాస అనుభవాన్ని సుసంపన్నం చేసే అసమానమైన ప్రపంచ అవకాశాలకు అందిస్తారు.

ఓక్రిడ్జ్ బాచుపల్లి హైదరాబాద్‌లోని 3వ బెస్ట్ ఇంటర్నేషనల్ స్కూల్‌గా నిలిచింది. టైమ్స్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ ర్యాంకింగ్ 2023 ప్రకారం నార్త్‌వెస్ట్ రీజియన్‌లో నెంబర్ వన్ పాఠశాలగా ప్రతిష్టాత్మకమైన టైటిల్ కలిగి ఉంది. ఎడ్యుకేషన్ వరల్డ్ ఇండియా స్కూల్ ర్యాంకింగ్స్ 21–22 ద్వారా హైదరాబాద్, తెలంగాణలోని టాప్ 3 ఇంటర్నేషనల్ డే స్కూల్స్‌లో కూడా గుర్తింపు పొందింది.



గాంధీనగర్ లోని అభ్యుదయ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించింది తూఫాన్ ఫౌండేషన్ సంస్థ. శుక్రవారం పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ్యులు డా.లక్ష్మణ్ తనయుడు రాహుల్ కోవ మరియు సామాజిక వేత్త దోనేటి సత్యం పాల్గొని ఇద్దరు విద్యార్థులకు ఆర్థిక(ఫీజ్) సహాయం నగదు అందించారు. కార్యక్రమంలో పాల్గొన్న సాఫ్ట్ వేర్ ఉద్యోగి తాడెపల్లి శ్రీనివాస్ తూఫాన్ సంస్థ భవిష్యత్తులో చేయబోయే స్వచ్ఛంద సేవ కార్యక్రమానికి స్పాన్సర్ చేయనున్నట్లు ప్రకటించారు. నేటి తరం యువత ఉద్యోగం ... సంపాదనతో పాటు సమాజహిత కార్యక్రమాల్లో పాల్గొనడం ముదావహని రాహుల్ కోవ పేర్కొన్నారు. తూఫాన్ ఫౌండేషన్ అధ్యక్షుడు డి.బాలకృష్ణ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో అభ్యుదయ హై స్కూల్ ప్రిన్సిపల్ శైలజ, చిలుకూరి లలిత, తాడేపల్లి శ్రీనివాస్, బిజెపి ఓబీసీ నాయకులు తోలుపునూరి రమేష్ గౌడ్, లక్ష్మీనారాయణ(బంటి), రవీందర్ గౌడ్, పిల్లల కుటుంబ సభ్యులు, స్కూలు టీచర్లు తదితరులు పాల్గొన్నారు. ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః

# ఎన్ఐఐఎహెచ్‌లో సామర్థ్యాన్ని పెంచే కార్యక్రమాలు

సోమాజిగూడ/మేజర్ న్యూస్:షిల్లాంగ్‌లోని ఎన్.ఈ.ఐ. ఏ . హెచ్ వద్ద పెరిఫెరీ రోడ్‌తో అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్, ఫార్మసీ బిల్డింగ్ మరియు సరిహద్దు గోడకు శంకుస్థాపన చేస్తున్నప్పుడు సోనోవాల్ గెస్ట్ హౌస్‌ను ప్రారంభించాడు ఈశాన్య ప్రాంతంలో హెల్త్‌కేర్ ఇన్‌ఫ్రాని పెంచడానికి మోడీ ఆధ్వర్యం లో నీ కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందనీ , ఎన్. ఈ .ఐ.హెచ్145 కోట్ల కంటే ఎక్కువ పెట్టుబడిని పెట్టినట్లు కేంద్ర మంత్రి సోనోవల్ తెలిపారు.

2023–24 సామర్థ్య విస్తరణ కోసం సర్బానంద సోనోవాల్ ఎన్. ఈ .ఐ. ఏ.హెచ్ ఆయుర్వేద మరియు హోమియోపతి పెరిఫెరల్ ఓ .పి.డి ని తూర్పు ఖాసీ హిల్స్‌లోని స్మిట్‌లో ఏర్పాటు చేసి, 20 సంవత్సరాల నుండి ప్రజలకు సహాయం చేస్తుందనీ తెలిపారు.సర్బానంద సోనోవాల్ మాట్లాడుతూ భారతదేశంలో నయం కాని రోగాలను, భారతదేశం ద్వారా నయం చేయడం ఆయుష్ యొక్క పునరుజ్జీవ ఉద్యమం యొక్క లక్ష్యం అని ఆయన వ్యాఖ్యానించారు .

సర్బానంద సోనోవాల్ ఈరోజు నగరంలోని మౌద్‌లాంగ్‌డియాంగ్‌లోని క్యాంపస్‌లోని నార్త్ ఈస్టర్న్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద మరియు హోమియోపతి లో సామర్థ్యాన్ని పెంచడానికి బహుళ ప్రాజెక్టులను ప్రారంభించారు. అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్, ఫార్మసీ బిల్డింగ్, అలాగే ప్రవేశ మరియు నిష్క్రమణ గేట్లతో సహా ఎక్స్‌టెమల్ ఎలక్ట్రిఫికేషన్‌తో పూర్తి చేసిన పెరిఫెరీ రోడ్‌తో సరిహద్దు గోడకు పునాది రాళ్లను వేసిన గెస్ట్ హౌస్ వేల్‌ను ఆయుష్ మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్ మాట్లాడుతూ, ఎన్.ఈ.డి. ఏ . హెచ్ వద్ద సామర్థ్యం పెరగడంతో, సాంప్రదాయ ఔషధం యొక్క ప్రతి సూత్రీకరణకు శాస్త్రీయ ఆధారాలతో రుజువును స్థాపించడానికి మేము ప్రయత్నిస్తున్నందున, నేర్చుకోవడానికి, సహకరించడానికి మరియు బలాన్ని పెంచుకోవడానికి మాకు ఒక ప్రత్యేకమైన అవకాశం ఉంది. ఈ సంస్థ ఇప్పటికే ఆయుర్వేదం మరియు హోమియోపతిలో దాదాపు వెయ్యి మంది నిపుణులకు శిక్షణనిచ్చిందని ఇది గొప్ప విషయం అని అన్నారు. ఈ ప్రాంతంలో, ప్రత్యేకించి మేఘాలయలో ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను బాగా పెంచింది, మేము మా దృక్పథాన్ని సాకారం చేసుకోవడానికి దగ్గరగా వెళుతున్నాము. స్వస్థ భారత్‌కు చెందిన డైనమిక్ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ. ఈ కొత్త వైద్యుల దళం, ఆయుష్ ఔషధం యొక్క సూత్రీకరణలను రుజువు చేసి, ప్రజలకు ఎలాంటి ప్రయోజనాలను చేకూర్చేందుకు సహాయం చేస్తుంది. వేలాది మంది స్థానిక సమాజాలలో ప్రబలంగా ఉన్న మన పాతకాలపు గృహ చికిత్సలకు వారు దగ్గరగా ఉన్నారు. సంవత్సరాలుగా, కానీ ఇప్పుడు అనేక వ్యాధులకు చికిత్స చేయడానికి శాస్త్రీయంగా నిరూపితమైన రోగి సంరక్షణ పరిష్కారాల విస్తృత శ్రేణితో, భారతదేశంలో హీల్ ఇన్ ఇండియా, ఆయుష్ యొక్క పునరుజ్జీవ ఉద్యమం యొక్క లక్ష్యం అని ఆయన వ్యాఖ్యానించారు.

# ఊహించని ప్రతికూలతల నుంచి రక్షణకే హెచ్ఎన్ఐల ప్రాధాన్యత

హైదరాబాద్, మేజర్ న్యూస్: హెచ్ఎన్ఐలు టర్మ్ ఇన్సూరెన్స్ కవర్ కొనుగోలు చేయడానికి ముందు తమకు, తమపై ఆధారపడిన వారికి ఊహించని ప్రతికూలతల నుంచి రక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నారని పాలసీబజార్.కామ్ హెడ్ టర్మ్ ఇన్సూరెన్స్ రిషబ్ గార్గ్ తెలిపారు. సంపద సంరక్షణ, వారసత్వ భద్రతకు అనుగుణంగా కవరేజ్ మార్గాలను అందించే జీవిత బీమా సంస్థలు పాలసీలను అందిస్తున్నాయని పేర్కొన్నారు. భారతదేశంలో టర్మ్ ఇన్సూరెన్స్ ఆకర్షణలలో చెప్పుకోదగ్గ అంశం ఏమిటంటే.. గణనీయమైన కవరేజీని అందించినప్పటికీ దాని స్థోమత ఐదు 5 కోట్ల వంటి ముఖ్యమైన కవరేజ్ కోసం నెలవారీ ప్రీమియంలు తరచూ మూడు వేల నుంచి మూడు వేల ఐదు వందల వరకు ఉంటుందన్నారు. ఇది హెచ్ఎన్ఐలకు బలమైన జీవిత కవరేజీని నిర్ధారించడానికి ఖర్చుతో కూడుకున్న మార్గమన్నారు. వాస్తవానికి ఎఫ్వై 23లో టర్మ్ ఇన్సూరెన్స్ వ్యాపారంలో 25 శాతం హెచ్ఎన్ఐఎస్ ద్వారా జరిగిందన్నారు. పాలసీబజార్ అధ్యయనం ప్రకారం.. హెచ్ఎన్ఐ కొనుగోలుదారులు అత్యంత ఇష్టపడే కవర్ మొత్తం 1.75 కోట్లు అన్నారు. దాదాపు 50 శాతం కొనుగోలుదారులు ఈ కవరేజీని ఎంచుకున్నారని తెలిపారు. టెలి–మెడికల్ చెక్–అప్‌లను ప్రవేశపెట్టడం వల్ల ఎన్నారైలు గణనీయమైన కవరేజీతో టర్మ్ ఇన్సూరెన్స్ కొనుగోలు చేయడంలో మూడు రెట్లు పెరిగాయని చెప్పారు. భౌతిక తనిఖీలు సవాళ్లు ఎదుర్కొంటున్న దేశాల నుంచి ఈ పెరుగుదల ఏర్పడిందన్నారు. టెలి–మెడికల్ చెక్–అప్‌లు టర్నరౌండ్ సమయాన్ని తగ్గించడమే కాకుండా మొత్తం కస్టమర్ అనుభవాన్ని గణనీయంగా మెరుగుపరుస్తాయని పేర్కొన్నారు. వాస్తవానికి, పాలసీబజార్ అధ్యయనం ప్రకారం 75 శాతం మంది ఎన్ఆర్ఐ కస్టమర్లు హెచ్ఎన్ఐలు అన్నారు.

# చార్టర్డ్ అక్కౌంటెంట్లను మోసగించిన నిందితుడిని అరెస్టు చేసిన నగర సి.సి.ఎస్. పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పలువురు చార్టర్డ్ అక్కౌంటెంట్లకు మాయ మాటలు చెప్పి,నమ్మించి నమ్మక ద్రోహం చేసి ఏకంగా 2.48కోట్ల మేరకు డబ్బులు వసూలు చేసి, తప్పిం చుకుని తిరుగుతున్న ఓ నిందితుడిని నగర సి.సి.ఎస్. పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి,నిందితున్ని శుక్రవారం అరెస్టుచేసి రిమాండ్‌కు పంపారు. ఈ కేసుకు సంబం ధించి హైదరాబాద్ సిటీ డి.డి. సి.సి.ఎస్. డి.సి.పి. తెలిపిన వివరాల ప్రకారం.....కాచిగూడ నింబోలిఅడ్డలోని శ్రీకృష్ణ అపార్టుమెంట్స్‌లో నివసిస్తున్న శ్రీనాథ్ రాఠి (29) వృత్తిరీత్యా టీచింగ్ విధులు నిర్వహిస్తుంటాడు. నిందితుడు శ్రీనాథ్ రాఠి పలువురు చార్టర్డ్ అక్కౌంటెంట్లకు మాయమాటలు చెప్పి,వారివద్దనుంచి అందినంత డబ్బులు దండుకున్నాడు. ఇలా ఏకంగా రూ.2.8కోట్ల మేరకు డబ్బులు వారినుంచి వసూలు చేశాడు. తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వమని ఫోన్‌చేస్తే, ఏలాంటి సమాధానం రాకపోవడంతో,గత్యంతరం లేక చార్టర్డ్ అక్కౌంటెంట్‌లు తాము నిండా మోసపోయామని నిర్ణయించుకుని సి.సి.ఎస్. పోలీసులను ఆశ్రయించి, నిందితుడు చేసిన మోసం గురించి నేరుగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును అందుకున్న సి.సి.ఎస్. పోలీసులు రంగంలోకి దిగి, తప్పించుకుని తిరుగుతున్న నిందితుడిని విశ్వాసనీయమైన సమాచారం మేరకు అతన్ని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించడం జరిగిందని డి.సి.పి. తెలిపారు. ఈ కేసు ఈ.ఓ.డబ్ల్యు.–11 టీమ్ ఏ.సి.పి. జి. వెంకట్‌రెడ్డి పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ డి. బిక్షపతి విచారణలో హెచ్.సి. శ్రీశైలం,పి.సి.ల నరేష్ బాబులు నిందితుడిని పట్టుకోవడంలో ఎంతో కీలక పాత్రను పోషించారు.

# ఎమ్మెల్యే లాస్య నందిత అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఓఆర్ఆర్ పై జరిగిన రోడ్డు ప్రమాదంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కొన్ని రోజుల క్రితం ఆమె తండ్రి సాయన్న మరణం మరువకముందే కుటుంబంలో ఇలా జరగడం చాలా బాధాకరమైన విషయమని అన్నారు. ఎంతో భవిష్యత్తు ఉన్న లాస్య నందిత ఇలా రోడ్డు ప్రమాదంలో చనిపోవడం నిజంగా ఇప్పటికీ నమ్మశక్యంగా లేదని అన్నారు. సాయన్న కుటుంబంతో ఉన్న అనుబంధాన్ని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గుర్తు చేసుకున్నారు. ఎంతో సౌమ్యంగా అందరినీ అన్నా అంటూ పలకరిస్తూ చిరునవ్వులు చిందిస్తూ కళ్ళ ముందు కనిపించే లాస్య నందితా ఇక లేదు అన్న వార్త జీర్ణించుకోలేకపోతున్నామని విషాదం వ్యక్తం చేశారు.. భగవంతుడు ఆ కుటుంబానికి ధైర్యాన్ని ప్రసాదించి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాను అని తెలిపారు.

# 25న బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక

కూకట్ పల్లి మేజర్ న్యూస్ :మియాపూర్ గాయత్రీ బ్రాహ్మణ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 25 వ తేదీన 13 వ రాష్ట్ర స్థాయి బ్రాహ్మణ వివాహ పరిచయ వేదికను మియాపూర్ జనప్రియా అపార్టుమెంట్స్‌లోని షిర్డి సాయిబాబా ఆలయంలో నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ ప్రతినిధి మూర్తి శనివారం తెలిపారు . వేదికలో పాల్గొనదలచిన వారు ముందస్తు రిజిస్టేషన్‌ను చేయించు కోవ చ్చునన్నారు. అదే రోజున స్పాట్ రిజిస్టేషన్‌కు అవకాశం ఉంటుందని మూర్తి పేర్కొన్నారు. రిజిస్టేషన్ , ఇతర వివరాల కోసం 9948321233/ 7981413159/ 9246844496/ 9346971918/ 9704405065/ 837 4065225 నంబర్లలో సంప్రదించాలన్నారు. ఈ లింక్ https://forms. gle/9e4AcgSAtCdoXjnTA /94 ద్వారా ఆన్‌లైన్‌లో వివరాలను రిజిస్టేషన్ చేసుకోవాలన్నారు.

# బిజెపితోనే సమగ్ర అభివృద్ధి...బీజేపీ శాసన సభ పక్ష నేత ఏ.మహేశ్వర్ రెడ్డి

## సంక్షేమం అంటేనే నరేంద్ర మోడీ అభివృద్ధి అంటేనే బిజెపి సర్కార్...చేవెళ్ల మాజీ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి






గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : బిజెపి తోనే సమగ్ర అభివృఎద్ధి అని బీజేపీ శాసన సభ పక్ష నేత ఏ.మహేశ్వర్ రెడ్డి అన్నారు. విజయ సంకల్ప యాత్రలో భాగంగా శుక్రవారం శేరిలింగంపల్లి అసెంబ్లీ నానక్ రామ్ గూడ నుండి మియాపూర్ ఆల్విన్ కాలనీ చౌరస్తా వరకు జరిగిన రోడ్ షో మరియు హఫీజ్ పేట్ డివిజన్ ఆల్విన్ కాలనీలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ముఖ్య అతిథిగా విచ్చేసిన శాసనసభా పక్ష నేత ఏ.మహేశ్వర్ రెడ్డి , చేవెళ్ల మాజీ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ ఇంఛార్జి మల్లారెడ్డి, ప్రబారి శ్రీనివాస్ ,అసెంబ్లీ కన్వీనర్ రాఘువేందర రావు, కొరడాల నరేష్ , కసిరెడ్డి భాస్కర్ రెడ్డి , సురభి రవీందర రావు ,ప్రభాకర్ యాదవ్, మహేష్ యాదవ్ , నవతారెడ్డి , సింధు రెడ్డి, బిందు, నరేందర్ రెడ్డి , మహేష్ యాదవ్, శ్రీధర్ గౌడ్, మరియు బీజేపీ శ్రేణులతో కలిసి పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి దేశ వ్యాప్తంగా చేపట్టిన విజయ సంకల్ప యాత్రల్లో భాగంగా తెలంగాణ లో 5యాత్ర లు జరుగుతున్నాయని ఇందులో వేలాదిగా ప్రజలు, యువత, రైతులు తరలి వస్తున్నారని అన్నారు. దేశ అభివృఎద్ధి అణగారిన వర్గాల అభివృఎద్ధి మోడీ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని ప్రజలు నమ్ముతున్నారని అన్నారు, మోడీ సంక్షేమ పథకాల పట్ల ప్రజల నుండి మంచి స్పందన ఉందని అన్నారు, గత ప్రభుత్వం చేసిన మోసాలు మళ్ళీ కాంగ్రెస్ చేసిన మోసాలు ప్రజలకు అవగాహనా ఉందని, ప్రజలు కుటుంబ పార్టీలను నమ్మరని, ప్రజలు రామరాజ్యం రావాలని కోరుకుంటున్నారని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రం లో మళ్ళీ మోడీ గారే ప్రధాన మంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని, మూడవ సారి మోడీ ప్రధాని కావడం ఖాయమని, ముఖ్యంగా తెలంగాణా నుండి అత్యధిక ఎంపీ సీట్లు గెలవబోతున్నామని ధీమా వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమం రాష్ట్ర నాయకులు ,జిల్లా నాయకులు ,డివిజన్ నాయకులు ,వివిధ మోర్చల నాయకులు , కార్యకర్తలు అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ బిజినెస్ లోన్‌లకు తమ ఆఫరింగ్స్‌ను విస్తరించిన క్రెడిట్‌బి



హైదరాబాద్, మేజర్ న్యూస్; భారతదేశంలోని ప్రముఖ ఆన్లైన్ ఋణ పరిష్కారాల ప్రదాత అయిన క్రెడిట్బీ, వ్యాపారాల కోసం రుణాలు ఇవ్వడంతో పాటు తమ ఉత్పత్తి శ్రేణిని వైవిధ్యప రచనున్నట్లు ప్రకటించింది. స్వయం ఉపాధి కస్టమర్ల కోసం బ్రాండ్ యొక్క రుణ సమర్పణ, భారతదేశంలోని చిన్న సంస్థలకు తనఖా రహిత రుణాలను అందించడమే కాకుండా, ఆర్థిక సేవలు తగినంతగా లభించని కస్టమర్ల కోసం ఆర్థిక చేరికను పెంచడానికి దాని నిబద్ధతను వునరుద్ఘాటిస్తుంది.క్రెడిట్బీ యొక్క కొత్త ఆఫర్తో, ఒక వ్యాపారి టిక్కెట్ పరిమాణంతో రూ. 15,00,000 వరకు అన్ సెక్యూర్డ్ రుణాన్ని ఆర్బీఐ లైసెన్స్ పొందిన ఇన్-హౌస్ ఎన్బీబీసీ, క్రేజీ బీ ( క్రేజీబీ) ద్వారా క్రెడిట్బీలో , 3 సంవత్సరాల వరకు తిరిగి చెల్లింపు వ్యవధి పొందవచ్చు. క్రెడిట్బీ ప్రస్తుతం సుమారు 3000 కేవైబీ లను రోజూ 2000 ఉద్యమ్స్ ను ప్రాసెస్ చేస్తుంది. రాబోయే 2-3 సంవత్సరాలలో వ్యాపార విభాగం నుండి 20-25% తోడ్పాటుతో , దాని రుణ పోర్ట్ఫోలియోను వైవిధ్యపరచడం బ్రాండ్ యొక్క వ్యూహాత్మక లక్ష్యం. ఈ వ్యాపారాల పెరుగుతున్న ఆకాంక్షలకు అనుగుణంగా, క్రెడిట్బీ క్రమంగా పెద్ద టిక్కెట్ సైజ్ సెక్యూర్డ్ లోన్లను రూ. 25 లక్షలు వరకూ అందించటంతో పాటుగా 10 సంవత్సరాల దీర్ఘకాలిక రీపేమెంట్ వ్యవధి కూడా అందించనుంది.వ్యక్తిగత రుణాల విభాగంలో ప్రముఖ స్థానాన్ని క్రెడిట్బీ కలిగి ఉంది, చెప్పుకోదగిన నెలవారీ డిస్బర్సల్స్ రేటు అన్సెక్యూర్డ్ లోన్ సెగ్మెంట్లో రూ. 1500 కోట్లు గా వుంది. దాని విజయాన్ని ఆధారం చేసుకొని, బ్రాండ్ ఇప్పుడు మెట్రోలలోని చిన్న వ్యాపారాల కోసం, టైర్-2/3 నగరాల కోసం ఈ విజయాన్ని వునరావృఎతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. క్రెడిట్బీ సహ వ్యవస్థాపకుడు సీఈఓ మధుసూదన్ ఏకాంబరం మాట్లాడుతూ, మన ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అయిన స్వయం ఉపాధి వ్యాపారాలకు అవసరమైన రుణ సదుపాయంతో పెద్ద మొత్తంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సాధికారతను లక్ష్యంగా చేసుకున్నాము . క్రెడిట్బీ వద్ద, క్రెడిట్ చరిత్ర లేని వారితో సహా 1 కోటికి పైగా ఉన్న మా విస్తారమైన వ్యక్తిగత రుణ ప్రత్యేక కస్టమర్ల గురించి మేము లోతైన అవగాహన పొందాము. కొత్త ఉత్పత్తి మా ప్రస్తుత ఆఫర్లను పూర్తి చేస్తుంది, స్వీయ ఉపాధి పొందుతున్న వ్యక్తులు మరియు జీతాలు తీసుకునే కస్టమర్ల ద్వారా ఎంటర్ప్రైజెస్ వృఎద్ధి మూలధన అవసరాలకు మద్దతు ఇస్తుంది, వారు తరచుగా అధికారిక వనరుల నుండి ఫైనాన్సింగ్ను యాక్సెస్ చేయడానికి కష్టపడతారు. సౌకర్యవంతమైన డిజిటల్ ప్రక్రియలు, అనుషంగిక రహిత రుణాల ద్వారా, మేము క్రెడిట్ అంతరాన్ని తగ్గించడం, విజయాన్ని ప్రోత్సహించడం మరియు భారతదేశ చిన్న వ్యాపార రంగ అభివృఎద్ధికి తోడ్పడడం లక్ష్యంగా పెట్టుకున్నాము... అని అన్నారు

# నేషనల్ లెవెల్ టెక్నికల్ ఫెస్ట్ వలారస్ 2కె24 ఈవెంట్

దుండిగల్ మేజర్ న్యూస్ : మరి లక్ష్మణ్ రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్, ఫార్మసీ కళాశాలలో సాంకేతిక అభివృఎద్ధిలో భాగంగా నేషనల్ లెవెల్ టెక్నికల్ ఫెస్ట్ వలారస్ 2కె24 ఈవెంట్ ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బ్రిగేడియర్ పి గణేశం, శాంత తౌతం, కుమారి శ్రేయ రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు సాంకేతికపరమైన ఆవిష్కరణలు ప్రదర్శించడం జరిగింది. వీటిలో ముఖ్యంగా రోబోటిక్స్, కోడింగ్ అండ్ డీబగ్గింగ్, బిల్డింగ్ ఆర్కిటెక్చర్, బిజినెస్ ఈ సమ్మిట్, పేపర్ ప్రజెంటేషన్, వెల్డింగ్, బ్యాటరీ వెహికల్స్, బ్లడ్ టెస్ట్ అండ్ ఐ చెకప్, ప్రధానంగా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ మీద భవిష్యత్తు ఉపయోగాలు గురించి వివరించారు. కళాశాల డైరెక్టర్ వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఈ ఫెస్ట్ లో వివిధ రాష్ట్రాల నుండి ఇంజనీరింగ్ విద్యార్థుల వినూత్న ఆలోచనలు, వారి సామర్థ్యాలను, ప్రతిభను ప్రదర్శించడానికి అవకాశం కల్పించడానికి అనేక టాప్ క్లాస్ ఈవెంట్ లు నిర్వహించబడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమం వాలరస్ 2కె24 పేరుతో ఘనంగా జరిగాయన్నారు.







ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ కె వెంకటేశ్వర రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ మురళి ప్రసాద్, ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ అర్నబ్ మాలిక్, విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలి

## సిల్వర్ శ్రీనివాస్ మాదిగ



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలను అడ్డుకుని ప్రభుత్వ భూములను కాపాడాలని ఎంఆర్పిఎస్ డిప్యూటీ ఎమ్మార్వో అశ్విన్ కుమార్ కు సిల్వర్ శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వకర్మ కాలనీలో సర్వే నంబర్ 190 లోగల భూములలో అక్రమ కట్టడాలు వెలిశాయని, అక్రమ కట్టడాలను వెంటనే తొలగించి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ ఎం ఎస్ పి పార్టీ మేడ్చల్ జిల్లా నాయకులు సిల్వర్ శ్రీనివాస్ మాదిగ, రాస మల్ల యాదగిరి మాదిగ, సంఘీ మహేష్, యువసేన ప్రధాన కార్యదర్శి ఇసురం రమేష్ మాదిగ, మహిళా జిల్లా అధ్యక్షురాలు నడిమి దొడ్డి సలోమి, మండల సీనియర్ నాయకులు మట్ట నరసింహులు, రాజేందర్ పిళ్ళై తదితరులు పాల్గొన్నారు..





చర్లపల్లి డివిజన్ యువ నాయకులు బత్తుల శ్రీకాంత్ యాదవ పుట్టిన రోజు సంధర్భంగా శుక్రవారం రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ,మాజీ మేయర్ రామ్మోహన్,కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్ లను మర్యాద పూర్వకంగా కలిశారు ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జి బాల్ రెడ్డి,నాయకులు వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.. **కాప్రా, మేజర్ న్యూస్**

# గత వర్షాకాలంలో తలెత్తిన సమస్యలు పునరావృఎతం కాకుండా చర్యలు తీసుకుంటున్నాం

## కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎ.ఎస్. రాజు నగర్,మహోధాయ ఎనక్లేవ్ కాలనీలలో నూతనంగా వరద నీటి కాలువ నిర్మాణం చేపట్టబోయే పరిసర ప్రాంతాలను శుక్రవారం స్థానికులతో కలిసి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పర్యటించారు.ఈ సందర్భంగా ఉప్పలపాటి శ్రీకాంత్ మాట్లాడుతూ గత వర్షాకాలంలో తలెత్తిన సమస్యలు వునరావృఎతం కాకుండా చర్యలు చేపడుతున్నామని అన్నారు.డివిజన్ పరిధిలోని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ, కాలనీలను అన్ని రంగాలలో అభివృఎద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీలు గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు , ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో అన్ని రంగాలలో అభివృఎద్ధి చేసి ఆదర్శవంతమైన, డివిజన్ గా తీర్చిదిద్దుతామని శ్రీకాంత్ అన్నారు.ఈ కార్యక్రమంలో కాలని వాసులు చొక్కా రావు గారు,రాజు గారు, జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్లు నవీన్, అన్వర్ మరియు తదితరులు పాల్గొన్నారు

# ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలలో పొరపాట్లు జరగకుండా చూడాలి

**జిల్లా ఇంటర్ విద్యాధికారి సత్యనారాయణ**



మెదక్ మెజార్ న్యూస్ ప్రతినిధి ; ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ఫిబ్రవరి మార్చి 2024 పురస్కరించుకొని గౌరవ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తేదీ 23 2024 న ప్రభుత్వ జూనియర్ కళాశాల మెదక్( బాలుర) లో చీఫ్ సూపర్డెంట్లు, డిపార్మెంట్ అధికారులు కు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్ విద్యాధికారి సత్యనారాయణ మాట్లాడుతూ ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించలన్నారు. పరీక్షలు



ప్రశాంతంగా నిర్వహించడానికి సూచనలు సలహాలు చేశారు. జిల్లాలో వార్షిక పరీక్షల్లో భాగంగా మొదటి సంవత్సరం విద్యార్థులు 6507 రెండవ సంవత్సరం విద్యార్థులు 6668 ఒకేషనల్ విద్యార్థులు 1165 పరీక్షలు రాయబోతున్నరాని,విద్యార్థులతో పరీక్షలకు హాల్ టికెట్లను ఇంటర్నెట్ ద్వారా కూడా పొందవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు శశిధర్ ,అశోక్, ఫ్లయింగ్ స్క్వాడ్ నరేందర్ ,సీనియర్ ప్రిన్సిపల్ రవీందర్ ,అవనిష్, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక నిల్వాలపై టాస్క్ ఫోర్స్ అధికారుల దాడి



బెజ్జంకి,సూర్యన్యూస్: మండలంలోని గాగీల్లపూర్,బెజ్జంకి క్రాసింగ్ గ్రామ శివారులో నమ్మదగిన సమాచారం మేరకు ఇసుక అక్రమ నిల్వాలపై టాస్క్ ఫోర్స్ అధికారులు శుక్రవారం దాడి చేశారు. ఇసుక నిల్వలపై చట్టపరమైన చర్యలకు స్థానిక పోలీసులకు అదేశాలు జారీ చేశారు. అక్రమ ఇసుక,రేషన్ బియ్యం తరలింపు,మత్తు పదార్థాలను కలిగియున్న, విక్రయించిన చట్టపరమైన చర్యలు తప్పవని టాస్క్ ఫోర్స్ అధికారులు హెచ్చరించారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే 8712667446, 8712667447 నంబర్లకు సమాచారం అందించాలని సూచించారు.

# గుంత మర్పల్లిలో హై మాస్ట్ లైట్ ఏర్పాటు



ఝరాసంగం:మేజర్ న్యూస్: ఝరాసంగం మండలంలోని గుంత మర్పల్లి లో శుక్రవారం ఎంపీ నిధులతో హైమాస్ట్ లైటును ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్ నాయకులు,మాజీ కేతకి అలయ కమిటీ చైర్మన్ నరసింహగౌడ్ తన అనుచరులతో కలిసి ఈ ఐ మాస్ లైట్ ను ఏర్పాటు చేశారు. ఈ హైమాస్ట్ లైట్ కు నిధులు మంజూరు చేసిన ఎంపీ బీబీ పాటిల్,ఎమ్మెల్యే మాణిక్ రావు, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ లకు నరసింహ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా గౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయని కొనియాడారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బ్రహ్మాండమైన మెజార్టీతో గెలిచి తిరిగి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సుధాకర్ రెడ్డి, బంటు నర్సింలు, సంగమేశ్వర్ గౌడ్, సిద్దారెడ్డి, రవీందర్ రెడ్డి, జై కృష్ణారెడ్డి, బంటు పాపయ్య, విట్టల్ ,విట్టల్ రెడ్డి, రాజు, చింటూ, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అమ్మ వారి పల్లకి సేవ



పాపన్నపేట మేజర్ న్యూస్: ఏడుపాయల వన దుర్గా భవానీ అమ్మవారి పల్లకి సేవా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రతి పౌర్ణమి సందర్భంగా అమ్మవారికి పల్లకి సేవ కార్యక్రమన్ని నిర్వహిస్తుంటారు. అందులో భాగంగా శుక్ర వారం నాడు అమ్మవారికి పల్లకి సేవ నిర్వహించారు. ఉత్సవ విగ్రహాన్ని ఆలయ పరిసరాల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది సూర్య శ్రీనివాస్ మధుసూదన్ రెడ్డి ధర్మకర్తలు యాద గౌడ్ మనోహర్ తో పాటు ఆలయ సిబ్బంది , పూజారులు, ఆలయ అధికారులు, భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారి పల్లకి సేవలో పాల్గొన్నారు.

# వైభవంగా భవాని మాత విగ్రహ ప్రతిష్టపన

ఝరాసంగం,మేజర్ న్యూస్: ఝరాసంగంలోని చెన్నప్ప పటేల్ వెంచర్ లో నూతనంగా నిర్మించిన భవాని మాత ఆలయంలో శుక్రవారం భవాని మాత విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన వైభవంగా నిర్వహించారు. ఉదయం మండపారాధన, అమ్మవారికి జలాధివాసం,దుర్గసూక్త హోమం, గణపతి, నవగ్రహ, రుద్ర హోమాలు, అంకురార్పణ, ధాన్యధివాసం, ప్రదోషకాల పూజలు, చతుర్వేద పారాయణ సంగీతసేవ, పుష్పాధివాసం, మహా





మంగళహారతి తదితర పూజా కార్యక్రమాలను నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశం, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ నరసింహ గౌడ్, ఎంపీటీసీ రజిని ప్రియ సంతోష్ పాటిల్, బర్దీపూర్ అశ్రమ పీఠాధిపతి అవధూత గిరి మహారాజ్, నాయకులు నరసింహులు, ప్రభు పాటిల్, చెన్నప్ప పాటిల్ కుటుంబ సభ్యుల బృందం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులకు చెన్నప్ప పాటిల్ కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించి సత్కరించారు.



# ఎమ్మెల్యే లాస్య నందిత మృతి పట్ల మంత్రి దామోదర్ రాజనర్సింహ సంతాపం



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత శుక్రవారం ఉదయం పటాన్చెరు సమీపంలో ఔటర్ రింగ్ రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పట్ల మంత్రి దామోదర్ రాజనర్సింహ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శుక్రవారం జహీరాబాద్ పర్యటనకు వచ్చిన మంత్రి దామోదర్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతికి సంతాపం తెలిపారు. ఎంతో మంచి భవిష్యత్తు ఉన్న యువ ఎమ్మెల్యే రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమన్నారు. లాస్య నందిత మృతి నుండి ఆమె కుటుంబ సభ్యులు తేరుకునేలా భగవంతుడు ఆమె కుటుంబ సభ్యులకు మనోధైర్యం అందించాలని కోరారు ఈ సందర్భంగా ఆమె మృతికి సంతాపం ప్రకటించి రెండు నిమిషాలు మౌనం పాటించారు.

# రాయికోడ్ ఏ.డీ.ఏ గా సత్యనారాయణ



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ రాయికోడ్ నూతన సహాయ వ్యవసాయ సంచాలకులు గా (ఏ.డీ.ఏ ) డి.సత్యనారాయణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు